# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 21-5-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 218 పేజీలు:6 వెల: రూ.1/-


## కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు : మంత్రి తలసాని

హైదరాబాద్, మే20: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన ను స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుండె , కిడ్నీ , మోకాళ్ల చిప్పల మార్పిడి వంటి అత్యంత ఖరీదైన చికిత్సలు ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఎంఆర్ఐ , సిటీ స్కాన్ లు, క్యాత్ ల్యాబ్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

వైద్యం కోసం పేదలు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు బస్తీ దవాఖాన లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకు 350 బస్తీ దవాఖాన ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 153 బస్తీ దవాఖానా లు పని చేస్తుండగా, నూతనంగా మరో 14 మంజూరయ్యారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత యాదవ్, డాక్టర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాఖల సమన్వయంతో అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట : డీజీపీ అంజనీ కుమార్

హైదరాబాద్, మే20: సరిహద్దు, ఉత్తరాది రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చే అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులు, ఎక్సైజ్ , రైల్వే, ట్రాన్స్‌పోర్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యం రవాణా నిరోధం పై ఆయన శనివారం డీజీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ మద్యం తయారీ, గుడుంబాను నివారించామని వివరించారు. ప్రజలు ఇచ్చే సమాచారంతో అక్రమ మద్యం రవాణాదారులపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వివిధ శాఖల మధ్య మరింత సమన్వయంతో అక్రమ రవాణాను పటిష్టంగా నివారించవచ్చని సూచించారు. రైల్వే పోలీస్‌ఎ కూడా పూర్తి సహకారం అందిస్తుందని రైల్వేస్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

2014 నుంచి రాష్ట్రంలో అక్రమమద్యం నివారణకు 27 ,883 మందిపై కేసులు నమోదు చేసినట్టు సీఐడి విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్ వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం రవాణా చేసే 161 మందిపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ప్రధానంగా ఢిల్లీ, చండీగఢ్,కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్ ల నుంచి అక్రమంగా రాష్ట్రానికి రవాణా అవుతోందని తెలిపారు. తరచుగా అక్రమాలకూ పాల్పడే 15 మందిపై పీడీ చట్టాన్ని కూడా పెట్టామని పేర్కొన్నారు. గతంతో పోల్చితే ప్రొహిబిషన్ ఎక్సైజ్ కేసులు గణనీయంగా తగ్గాయని వివరించారు.

ప్రొహిబిషన్ ఎక్సయిజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ధరల్లో వ్యత్యాసం ఉండడం వల్ల గోవా, హర్యానా, చండీగఢ్ నుంచి అధికంగా అక్రమ మద్యం వస్తోందని పేర్కొన్నారు. కర్ణాటక, గోవా రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు అక్రమంగా మద్యాన్ని తెస్తున్నారని, అంతర్రాష్ట బస్సులు, టూరిస్ట్ వాహనాల ద్వారా అక్రమ మద్యం వస్తోందని తెలిపారు. దీనితోపాటు, నాగ్‌పూర్-బల్లార్షా, నిజామాబాద్ రైల్వే మార్గాల్లో కూడా అధికంగా వస్తోందని వివరించారు.


పుస్తకావిష్కరణ సభ




సమయం
తేది : 21-05-23 ఆదివారం,
సా॥5.30 ని॥లకు

వేదిక
సుందరయ్య విజ్ఞాన కేంద్రం
బాగ్‌లింగంపల్లి – హైదరాబాద్

ఆహ్వానం
స్కైబాబ
ప్రముఖ రచయిత

అధ్యక్షత : ప్రొ॥ ఘంటా చక్రపాణి
TSPSC మాజీ ఛైర్మన్

ఆవిష్కర్త : ప్రొ॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి
ప్రముఖ రచయిత

ముఖ్య అతిథి
జి. లక్ష్మీనరసయ్య
ప్రముఖ విమర్శకులు

అతిథులు
జూపాక సుభద్ర ప్రముఖ రచయిత్రి
సామిడి జగన్‌రెడ్డి ప్రముఖ రచయిత
డా. సుదర్శన్ బాలబోయిన అసిస్టెంట్ ప్రొఫెసర్

నిర్వహణ :హర్యాలీ ముస్లిం రచయితల వేదిక


### నేటి కందం– నేటికి అందం

కం॥ మన్నికగల సాంస్కృతికి కిపు
భిన్నత్వము నందున అభివృద్ధిని జరుపన్
మన్నన ప్రపంచ దేశము
లెన్నంగల కోరిక సలపె నింగమెల్పున్!!



(మే 21 అభివృద్ధి కొరకు సాంస్కృతిక భిన్నత్వ దానం
World Day for Cultural Diversity for development)

–రాధశ్రీ
సెల్:9494481210

## రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలపై సీఎం కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్, మే20:రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ప్రతిపాదనలపై సీఎం అధికారులతో చర్చిస్తున్నారు.

రాష్ట్రం ఈ 9 ఏండ్లలో సాధించిన విజయాలను ప్రతిబింబించేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. జూన్ 2న ప్రారంభమై 21 రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాల ప్రణాళికను సిద్ధం చేసేందుకు శుక్రవారం సచివాలయంలో మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత 9 ఏండ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఉత్సవాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని, జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఉత్సవాలపై రూపొందించే డాక్యుమెంటరీల గురించి సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఆయా శాఖలు సాధించిన విజయాలను చాటిచెప్పేలా శాఖలవారీగా డాక్యుమెంటరీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



## హైదరాబాద్‌కు అలియంట్ గ్రూపు.. 9 వేల కొత్త ఉద్యోగాలు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మే20: అమెరికాకు చెందిన అలియంట్ గ్రూపునంస్థ .. హైదరాబాద్‌లో కొత్త సెంటర్‌ను ఏర్పాటు చేయున్నది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ రంగంలో అలియంట్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ కంపెనీకి చెందిన సీఈవో ధవల్ జాదవ్‌ను హూస్టన్‌లో మంత్రి కేటీఆర్ కలిశారు. కన్సల్టింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పవర్‌హౌజ్‌గా పేరుగాంచిన అలియంట్ గ్రూపు .. హైదరాబాద్‌లోని బీఎఫ్ఎస్ఐ రంగాన్ని బలోపేతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంలో ఆ సంస్థ కొత్తగా 9 వేల మందిని రిక్రూట్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ట్యాక్స్, అకౌంటింగ్, ఆడిట్ సర్వీస్, ఐటీ టెక్నాలజీకి చెందిన యువతకు ఇదొక సదావకాశం అవుతుందని మంత్రి తెలిపారు. బీఎఫ్ఎస్ఐ పరిశ్రమకు హైదరాబాద్ నగరం కేంద్ర బిందువుగా మారుతోందని, అలియంట్ సంస్థ తీసుకున్న నిర్ణయం ఆ నగరంపై ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూపుతుందని మంత్రి తన ట్వీట్‌లో వెల్లడించారు.



## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి సహకరిస్తాం : మంత్రి తలసాని



హైదరాబాద్, మే20:బేగంపేట లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలోని తన చాంబర్ లో మున్సిపల్ పరిపాలనా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రవీందర్ యాదవ్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, కలెక్టర్ అమయ్ కుమార్, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బోర్డ్ కమిటీ వైస్ చైర్మన్ రఘురాం రెడ్డి, సభ్యులు పయాజ్ ఖాన్, వినోద్ లతో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను మంత్రికి విన్నవించగా, అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలోనే ఈ స్కూల్ కు ఎంతో గుర్తింపు ఉన్నదన్నారు. అలాంటి స్కూల్ మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఈ స్కూల్ లో చదువుకున్న వారిలో అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ లుగా, వివిధ ప్రభుత్వ శాఖలలో, రాజకీయ నాయకులుగా అనేక హోదాలలో ఎంతో ఉన్నతమైన స్థానంలో ఉన్నారని వివరించారు. స్కూల్ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం కోసం ప్రతిపాదనలను అందజేయాలని మంత్రి ఆదేశించారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ స్కూల్ లో తమ పిల్లలను చేర్పించాలనే ఆలోచనతో అనేక మంది తల్లిదండ్రుల నుండి అడ్మిషన్ ల కోసం తీవ్రమైన ఒత్తిడులు ఉన్న నేపధ్యంలో స్కూల్ అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించగా, తప్పనిసరిగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, ఖీఆూ వసంత, ఇంచార్జి జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లిబర్టి శ్రీవేంకటేశ్వరస్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు




హైదరాబాద్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్ లోని లిబర్టి వద్ద తిరుమల తిరుపతి దేవస్థానములచే (టిటిడి) నిర్మించబడిన కలియుగదైవం శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 నుంచి 31 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని టిటిడి లోకల్ అడ్వయిజరి కమిటీ తెలిపింది. శనివారం దే వాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటి అధ్యక్షుడు జి.వి.బాస్కర్ రావు కమిటి ఉపాధ్యక్షులు వై.రవి ప్రసాద్,కొమటి రెడ్డి లక్ష్మి,కొమ్మెర వెంకట్ రెడ్డి,ఆలయ కార్య నిర్వహణాధి కారి ఎం. రమేష్ బాబు లతో కలిసి బ్రహ్మోత్సవాలపోస్టర్ "ను ఆవిష్కరించారు. అనంతరం జి.వి.బాస్కర్ రావు మాట్లాడుతూ 26వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 27 ఉదయం ధ్వజారోహణం జరుగుతుందని అనంతరం శేష వాహనంపై శ్రీపద్మావతి గోదాదేవి. మన వేత శ్రీవారి ఊరేగింపు జరుగుతుందని, సాయంత్రం 8 గంటలకు శ్రీహనుమంతవాహనంపై శ్రీవారి ఊరేగింపు ఉంటుందన్నారు. 28వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనంపై ఊరేగింపు, 10 గంటలకు స్నవన తిరుమంజనం, రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు, 29న గజ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గంటలకు గరుడవాహనంపై ఊరేగింపు, 30వ తేదీ ఉదయం రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనంపై ఊరేగింపు, 31న ఉదయం మహాపూర్ణాహుతి, చక్రసాన్నం, సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం, 9 గంటలకు ధ్వజ । "వరోహణం జరుగుతాయని వారు వివరించారు. పై కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రలు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 150 కోట్ల రూపాయల ఖర్చుతో వివిధ దైవ కార్యక్రమాలను నిర్వ హిస్తున్నామని జి.వి. సుబ్బారావు తెలిపారు. ఈ సమావేశం లో కమిటి సభ్యులు కే.భోజి రెడ్డి,బి.వెంకట రమనా రెడ్డి,కే.కృష్ణ మోహన్ తదితరులు హాజరైనారు.

## ఉగ్రవాదం వీడితేనే పాక్‌తో మైత్రి : మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పొరుగుదేశమైన పాకిస్థాన్‌తో సంబంధాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో సాధారణ సంబంధాలనే భారతదేశం కోరుకుంటోందని, అలా జరగాలంటే ఆ దేశం ఉగ్రవాదాన్ని వదిలిపెట్టాలని, అది ఆ దేశ భాద్యత అని అన్నారు. జపాన్‌లో జరుగనున్న జీ-7 సదస్సుకు హాజరయ్యేందుకు నరేంద్ర మోదీ హిరోమిషా చేరుకున్నారు. దీనికి ముందు 'నిక్కీ ఆసియా' ఫైనాన్షియల్ న్యూస్‌పేపర్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతిస్తోందని, ఉగ్రవాదం, శాంతి అనేవి ఒకే ఒరలో ఇమడవని భారతదేశం పదేపదే చెబుతూ వస్తోంది. ఇటీవల గోవాలో జరిగిన ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశం గోవాలో జరిగినప్పుడు పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో హాజరైనప్పటికీ, భుట్టోకు, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలు చోటుచేసుకోలేదు.

కాగా, ప్రధానమంత్రి మోదీ తన ఇంటర్వ్యూలో చైనాతో సంబంధాల విషయంలోనూ పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భారతదేశం ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, అదే సమయంలో దేశ సార్వభౌమత్వం, గౌరవాన్ని కాపాడుకునేందుకు ఇండియా కట్టుబడి ఉంటుందని చెప్పారు. చైనాతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలంటే సరిహద్దు వివాదం విషయంలో శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలని అన్నారు. పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగానే ఇండో-చైనా మధ్య భవిష్యత్ సంబంధాలు ఆధారపడి ఉంటాయన్నారు. సాధారణ సంబంధాల పునరుద్ధరణతో ఆయా దేశాలతో పాటు యావత్ ప్రపంచానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ వైఖరిపై సమాధానమిస్తూ, ఇండియా ఎప్పుడూ శాంతివైపే నిలబడుతుందన్నారు.

రెండు దేశాల యుద్ధం వల్ల ఆహారం, ఇంధనం, ఎరువులు, నిత్యావసరాల ధరలు పెరిగి జనం ఇబ్బందులకు గురవుతారని, అలాంటి వారికి అండగా నిలిచేందుకు భారత్ ముందుంటుందని అన్నారు. ఇరుదేశాలతో సమాన సంబంధాలు కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మోదీ చెప్పారు. జపాన్‌తో సంబంధాలను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సహజ న్యాయం వంటివి రెండు దేశాలను దగ్గర చేశాయని అన్నారు. జీ-7 సదస్సులో కనెక్టివిటీ, సెక్యూరిటీ, ఆర్థిక భద్రత, ప్రాంతీయ వివాదాలు, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఆరోగ్య భద్రతతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీపైనా ప్రధానంగా చర్చిస్తారని తెలిపారు.

## 22 న భాగ్య రెడ్డి వర్మ 135 వ జయంతి ఉత్సవాలు

హైదేరంబాద్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రముఖ సంఘ సంస్కర్త భాగ్య రెడ్డి వర్మ 135 వ జయంతి ఉత్సవాలు ఈ నెల 22 న రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జయంతి ఉత్సవ కమిటి కార్యదర్శి మాదారి అజయ్ గౌతం ,ఉపాధ్యక్షులు డి.బాల నరసింహ, పి.బాల నరసింహ,సహాయ కార్యదర్శి మాదారి శ్రీలత గౌతం,ఆది హిందు సోషల్ సర్వీసు లీగ్ మేనేజింగ్ ట్రస్టి బిఎన్,ఘన ప్రకాష్ తెలిపారు. శనివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ 22 వ తేది సాయంత్రం 6 గంటలకు రాష్ట్రాక్ సాంఘిక సంక్షేమ శాఖామంత్రి కుప్పుల ఈశ్వర్ అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి క్.చంద్ర శేకర్ రావు,కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజుయ లక్ష్మి ,శాసన మండలి చర్మెన్ గుత్త సుకేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నట్లు తిలిపారు. ఈ సందర్భంగా జి,మురళీధర్ రావు కు భాగ్య రెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం 2023.ని అండ జేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లో కేఆర్.ఘనశ్యాం,పట్లురి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## 35 ఏండ్ల తర్వాత హైదరాబాద్ కమిషనరేట్‌ను పునర్ వ్యవస్థీకరణ

### -నగరంలో జూన్ 2వ తేదీ నుంచి అందుబాటులోకి కొత్త పోలీసు స్టేషన్లు

హైదరాబాద్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: 35 ఏండ్ల తర్వాత హైదరాబాద్ కమిషనరేట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో జూన్ 2వ తేదీ నుంచి కొత్త పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనాభా మేరకు కొత్త పీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 35 ఏండ్ల కింద కమిషనరేట్ పరిధిలో 25 లక్షల జనాభా ఉండేది. ఇప్పుడు నగర జనాభా 85 లక్షలకు పెరిగిందన్నారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం కేసీఆర్ చెప్పారని సీపీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే కమిషనరేట్ పరిధిలో 2 కొత్త డీసీపీ జోన్లు, 11 ఏసీపీ డివిజన్లు, 11 కొత్త లా అండ్ ఆర్డర్ పీఎస్‌లు, 13 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లతో పాటు 5 కొత్త ఉమెన్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సచివాలయం కోసం కొత్త పీఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సెక్రటేరియట్ పీఎస్‌ను బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సెక్రటేరియట్ పీఎస్‌కు స్పెషల్‌గా ఇద్దరు ఏసీపీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ కోసం ఒక డీసీపీతో పాటు 148 మంది పోలీసులను కేటాయించినట్లు తెలిపారు.

## హైదరాబాద్‌లో రూ.1250 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్న టెక్నిప్ ఎఫ్ఎంసీ.. మంత్రి కేటీఆర్ హర్షం




హైదరాబాద్, మే20: రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న పారిశ్రామిక విధానం, అందిస్తున్న ప్రోత్సాహంతో ఇప్పటికే ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి క్యూకడుతున్నాయి. తాజాగా ఫ్రెంచ్-అమెరికన్ ఆయిల్ అండ్ గ్యాస్ దిగ్గజం అయిన టెక్నిప్ ఎఫ్ఎంసీ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చింది. సాఫ్ట్‌వేర్ గ్లోబల్ డెలివరీ సెంటర్ అండ్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీకి హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకున్నది. రూ.1250 కోట్లతో నగరంలో కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నది.

దీని ద్వారా ఇంజినీరింగ్ విభాగంలో 2500 ఉద్యోగాలు, తయారీ రంగంలో మరో వెయ్యి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా మరో 3500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. టెక్నిప్ ఎఫ్ఎంసీ నిర్ణయం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల హైదరాబాద్‌కు అదిపెద్ద ప్రోత్సాహం లభించినట్లయిందని, నగర సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు.

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి- ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, మే20: తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలను ఆపద సమయంలో సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలిచి ఆదుకుంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 191 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.61లక్షల 24వేల 100 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే దాసరి పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారన్నారు.

అనారోగ్యం పాలైన, రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారు, ఇతర కారణాలతో చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, పీఏసీఎస్ ఛైర్మెన్‌లు, ఏఎంసీ ఛైర్మెన్‌లు, డైరెక్టర్లు, పట్టణాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్లో రూ.2000 నోటు చలామణి ఉపసంహరించుకున్న ఆర్బీఐ

న్యూ డిల్లీ మే 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మార్కెట్లో రూ.2000 నోటు చలామణి నుంచి ఆర్బీఐ ఉపసంహరించుకున్నది. ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు మార్చుకునేందుకు ప్రజలకు అనుమతి ఇచ్చింది. ఆర్బీఐ రూ.2000 అంతా అనుకున్నట్లే అయింది. 2016 నవంబర్ 8 అర్ధరాత్రి అర్ధంతరంగా నోట్ల రద్దు ప్రకటించిన కేంద్రం.. ప్రజల సౌకర్యార్థం రూ.2000, రూ.500 నోటు తీసుకొచ్చింది. కానీ, రూ.2000 నోటు వల్ల బ్లాక్ మనీ పెరుగుతుందన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకున్నది.రూ.2000 నోటును చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) శుక్రవారం ప్రకటించింది. దేశంలోని 19 ప్రాంతీయ ఆర్బీఐ శాఖల్లో వాటిని మార్చుకునేందుకు అనుమతి ఇచ్చింది. బ్యాంకులు సైతం రూ.2000 నోట్లను సర్క్యులేషన్‌లో పెట్టవద్దని ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసింది.రూ.2000 నోట్లు ఉన్న వారు వచ్చే సెప్టెంబర్ 30 లోగా బ్యాంకుల్లో సబ్మి?ట్ చేసి మార్చుకోవాలని స్పష్టం చేసింది. ఒక్కొక్కరూ ప్రతి విడతలోనూ రూ.20 వేల విలువైన నోట్లు మార్చుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ నెల 23 నుంచి రూ.2000 నోటు మార్చుకోవడానికి వెసులుబాటు కల్పించింది.

# ప్రతిష్టాత్మక వింగ్స్ ఇండియా 2024 ఈవెంట్ కోసం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కర్టెన్ రైజర్‌ను నిర్వహించింది

న్యూఢిల్లీ, మే20:పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఌ ఇండస్ట్రీ (ఈఎఅఎ) సహకారంతో వింగ్స్ ఇండియా 2024 ఈవెంట్ కి ప్రచారం లో భాగంగా న్యూఢిల్లీలో మే 18, 2023న కర్టెన్ రైజర్‌ను నిర్వహించింది.

ఒంద్ర పౌర విమానయాన మరియు ఉక్కు శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా ఈవెంట్ మరియు ప్రోమో వీడియోను ఆవిష్కరించారు మరియు వింగ్స్ ఇండియా 2024 బ్రోచర్‌ను విడుదల చేశారు.

పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా మాట్లాడుతూ దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్‌కు తన పాత్రను రెగ్యులేటర్ నుండి ఫెసిలిటేటర్‌గా మార్చడం ద్వారా సామర్థ్యాన్ని సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు.

వింగ్స్ ఇండియా 2024 కోసం గురువారం న్యూఢిల్లీలో జరిగిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో కేంద్ర పౌర విమానయాన మరియు ఉక్కు శాఖ మంత్రి ప్రసంగిస్తూ, సామర్థ్యాలను సృష్టించడం, అడ్డంకులను తొలగించడం మరియు ప్రక్రియలను సులభతరం చేయడం వంటి 3 విధాల వ్యూహాన్ని ప్రభుత్వం అవలంబించిందని, ఇది ఈ రంగం మరింత వేగంగా దూసుకుపోవడానికి సహాయపడిందని అన్నారు. గత తొమ్మిదేళ్లలో 74 విమానాశ్రయాలనుండి నేడు 148 విమానాశ్రయాలు కాగా రాబోయే మూడు, నాలుగేళ్లలో విమానాశ్రయాలు, హెలిపోర్ట్‌లు, వాటర్‌డ్రోమ్‌ల సంఖ్య 200కు పైగా పెరుగుతుందని పరిశ్రమకు ఆ దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు.

2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి ఏవియేషన్ మార్కెట్‌గా ఎదగడానికి పరిశ్రమకు ఉన్న అవకాశాలపై తన ఆలోచనలను పంచుకున్న మంత్రి, "భారతదేశం అమృత్ కాల్ నుండి శతాబ్ది కాల్ (2047) వైపుగా ప్రయాణం చేస్తున్నప్పుడు, భారతీయ విమానయానం కూడా మారుతుంది. మూడవ అతిపెద్ద దేశీయ మార్కెట్/ పద్దెనిమిదవ అతిపెద్ద అంతర్జాతీయ మార్కెట్/ఏడవ అతిపెద్ద దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్, ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా అవతరించింది. దేశంలో అంతర్జాతీయ విమానయాన హబ్‌ను సృష్టించేందుకు ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, భారతదేశం మరియు ఇతర దేశాల మధ్య భారీ సంఖ్యలో విమాన సేవలు మరియు ఓపెన్ స్కైస్ ఒప్పందాలు ఈ వృద్ధి లక్ష్యాన్ని సులభతరం చేస్తాయని ఆయన అన్నారు.

పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ రాజీవ్ బన్సాల్ తన ప్రసంగంలో దేశంలోని ప్రధాన విమానాశ్రయాలు అభివృద్ధి చెందుతున్నాయని, వాటిలో చాలా ఇప్పటికే విస్తరణ ప్రణాళికలను అమలు చేశాయన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 100 కంటే తక్కువ గమ్యస్థానాలకు అనుసంధానించబడి ఉందని, అయితే అంతర్జాతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి భారీ సామర్థ్య అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. చిన్న ఎయిర్‌క్రాఫ్ట్ సెగ్మెంట్‌లో వృద్ధి ఉందని శ్రీ బన్సాల్ తెలిపారు, "ఉడాన్ ప్రాంతీయ కనెక్టివిటీ పథకం కింద కొత్త వి వ ా న ా ( శ ్ య ్ ా ల ు ప్రారంభించబడుతున్నాయి మరియు ఇది టైర్ -2 మరియు టైర్ -3 నగరాల నుండి ఎక్కువ మంది దేశీయంగా విమాన ప్రయాణం చేసేలా చేస్తుంది. భారతదేశంలో అంతర్జాతీయ హబ్‌లను సృష్టించాలనే ఈ కల త్వరలో సాకారమవుతుందని భారతీయ విమానయాన సంస్థల భారీ ఆర్డర్ సూచిస్తోందని ఆయన అన్నారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ సంజీవ్ కుమార్, ఎయిర్‌బస్ ఎండి శ్రీ రెమి మైలార్డ్, ఫిక్కీ సెక్రటరీ జనరల్ శైలేష్ పాఠక్ మరియు ఎంఓసీఏ, ఏఏఐ నుండి అధికారులు, విదేశీ మిషన్లు మరియు పరిశ్రమల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. వింగ్స్ ఇండియా 2024, 2024 జనవరి 18 నుండి 21వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరగనుంది. కమర్షియల్, జనరల్ మరియు బిజినెస్ ఏవియేషన్ రంగాలకు సంబంధించిన సివిల్ ఏవియేషన్‌పై ఆసియాలోనే అతిపెద్ద ఈవెంట్‌గా దీనిని భావిస్తున్నారు. వింగ్స్ ఇండియా 2024 సహకారాన్ని ప్రోత్సహించడానికి, ఆవిష్కరణలను ప్రదర్శించడానికి మరియు వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ లబ్దిదారులను మరియు విమానయాన పరిశ్రమ నుండి పాల్గొనేవారిని ఈ ఈవెంట్ ఒక వేదిక పైకి చేర్చుతుంది.

# రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల నిర్వహణపై ఉన్నత స్థాయి సమన్వయ కమిటీ సమావేశం

హైదరాబాద్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సిఎం కప్ - 2023 జిల్లాస్థాయిలో 22 నుండి 24 వరకు జరిగే క్రీడా పోటీలను జయప్రదం చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.జిల్లాస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి జిల్లాకు చెందిన మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలు ఇతర జిల్లా ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్లు, అధికారులు సమన్వయం చేసి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.ఈనెల 28 నుండి ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి పోటీలను వైభవపేతంగా నిర్వహించాలని మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఉఊఓఅ లోని స్పోర్ట్స్ విభాగం - రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.మండల స్థాయిలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను గుర్తించి వాటిని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (సాయా) పర్యవేక్షణలోకి తీసుకురావాలని క్రీడా శాఖ అధికారులకు మంత్రి ఆదేసహించారు.సీఎం కప్ లో 18 క్రీడాంశాలకు సంబంధించి వివిధ క్రీడా సంఘాల అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా స్థాయిలలో క్రీడా పోటీలను విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించాలన్నారు.33 జిల్లాల్లో క్రీడ అసోసియేషన్ ల ప్రతినిధులు సమర్ధవంతంగా పనిచేసి సీఎం కఫ్ 2023 ను విజయవంతం చేయాలని మంత్రి అసోసియేషన్ నాయకులను కోరారు.సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల నిర్వహణపై నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థల ఛైర్మన్ లు రసమయి బాలకిషన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక ఌ సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాయా సాఆ డా. లక్ష్మీ, తెలంగాణ టూరిజం ఎండి మనోహర్, తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. మామిడి హరికృష్ణ, జాతీయ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఛైర్మన్ జగన్మోహన్ రావు, రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, సాయా అధికారులు ధనలక్ష్మి, సుజాత, అనురాధ, డాక్టర్ హరికిషన్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు డివైస్ ఓలు, క్రీడా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కనపడని 2000 రూపాయల నోట్లన్నీ తాడేపల్లి ప్యాలెస్‌లోనే..

## -టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు

అమరావతి మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: 2000 రూపాయల నోట్ల రద్దుపై టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కనపడని 2000 రూపాయల నోట్లన్నీ తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో డబ్బు వెదజల్లడానికి జగన్ రూ.2000 నోట్లు లక్షల కోట్లలో దాచుకున్నారని తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్, ఇడుపులపాయ ఎస్టేట్, లోటస్ పాండ్, బెంగళూరు ఎలహంకా నివాసాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కేంద్రం కూడా ఆంధ్రప్రదేశ్‌లో రూ. 2000 నోట్లు మార్పిడిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 30లోపు జగన్, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు వివిధ మార్గాల గుండా 2000 రూపాయల నోట్లు మార్చడానికి సిద్ధమయ్యారని తమ దగ్గర పూర్తి సమాచారం ఉందన్నారు. రెండువేల రూపాయల నోట్ల రద్దుతో నిన్న రాత్రి నుంచి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందని నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.

# నారీ శక్తి ఆవిర్భవిస్తోంది: డాక్టర్ ఎల్.మురుగన్

న్యూఢిల్లీ, మే20:ప్రస్తుతం కొనసాగుతున్న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియా పెవిలియన్‌లో 4వ రోజు మీడియా మరియు వినోద రంగంలో మహిళల పాత్రపై శక్తివంతమైన సెషన్‌తో ప్రారంభమైంది. 'షీ షైన్స్' అనే పేరుతో జరిగిన సెషన్‌ను యాక్టర్ ప్రొడ్యూసర్ ఖుష్బూ సుందర్ మోడరేట్ చేయగా, వక్తలుగా నటి ఈషా గుప్తా, గ్రీక్-అమెరికన్ డైరెక్టర్ డాఫ్నే ష్మోన్‌తో పాటు ఫిమేల్ సెంట్రిక్ చిత్రాలను రూపొందించిన ఫిల్మ్ మేకర్స్ మధుర్ భండార్కర్ మరియు సుధీర్ మిశ్రా పాల్గొన్నారు.

ప్రముఖ నటి ఖుష్బూ సుందర్ సంభాషణను ప్రారంభిస్తూ "భారతీయ సినిమా ఒక అందమైన దశలో ఉంది. ఇందులో మహిళలు నటులుగానే కాకుండా నిర్మాతలు, దర్శకులు మరియు సాంకేతిక నిపుణులుగా కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు." అని చెప్పారు.

మహిళా శక్తితో సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ గురించి భండార్కర్ మాట్లాడుతూ " సినిమాలో ఒక మహిళ హీరోగా ఉన్నప్పుడు నిధులు సేకరించడం కష్టం. కానీ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించిన, జాతీయ విజయం సాధించిన చిత్రాలను రూపొందించడం నా అదృష్టం. అవార్డులు. మహిళా ఆధారిత సినిమాతో మీకు కావాల్సిన బడ్జెట్ లభించదు. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి." అని తెలిపారు.

అలాంటప్పుడు ప్రమాదం ఎందుకు? అని అడిగినప్పుడు, భండార్కర్ మాట్లాడుతూ " నేను వారి (మహిళల) కోణం నుండి సినిమాలు చేయడం సౌకర్యంగా ఉన్నాను. ఇది కథలకు భిన్నమైన దృక్కోణాన్ని ఇస్తుంది." అన్నారు.

నేను చాందినీ బార్‌తో నిర్మాత వద్దకు వెళ్లినప్పుడు వాళ్లు డబ్బు పెట్టడానికి ఇష్టపడలేదు. ఆ తర్వాత మల్టిపుల్ హీరోలతో త్రిశక్తి అనే సినిమా చేయాల్సి వచ్చింది. సినిమా అస్సలు బాగా ఆడలేదు. అప్పుడు నేను చాందినీ బార్‌ని నిర్మించాలని నిర్ణయించుకున్నాను మరియు చివరకు నిర్మాతను బోర్డులోకి తీసుకురాగలిగాను. కృతజ్ఞతగా చాందినీ బార్ వాణిజ్యపరంగా మరియు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మహిళలను ప్రధాన పాత్రలుగా చేసుకుని మరిన్ని సినిమాలు తీయడానికి అదే నాకు ధైర్యాన్నిచ్చింది. నేటికీ, హీరోతో సినిమా చేస్తే సినిమా తీయడానికి వస్తున్న బడ్జెట్‌లు పెరుగుతాయని అంటున్నారు. కానీ నేను చేస్తున్న సినిమా చేయడం సంతోషంగా ఉంది. విషయాలు ఖచ్చితంగా మారుతున్నాయి, ముఖ్యంగా ఓటీటీతో, ఇది ప్రతి ఒక్కరికీ ఈ రిస్క్‌లను తీసుకునే అవకాశాన్ని ఇస్తుంది." అని చెప్పారు.

ఈషా గుప్తా తన అనుభవం గురించి మాట్లాడుతూ " ఈ సంవత్సరంతో నేను సినీ పరిశ్రమలో అడుగుపెట్టి దశాబ్దం పూర్తయింది. 2019 వరకు ఒక చిత్రంలో ముఖ్యమైన పాత్రను పోషించాలనేది కేవలం కల మాత్రమే. అనుపమ్ ఖేర్ మరియు కుముద్ మిశ్రాతో ఒక సినిమా తీయాలని మేము ప్రయత్నించాము. నేను మహిళా పోలీసు ప్రధాన పాత్రను పోషించాను. అయితే ఈ చిత్రానికి నిధులు రావడం చాలా కష్టమయింది. సినిమా థియేటర్లలోకి వచ్చినప్పుడు, అది అస్సలు ఆడలేదు కానీ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చినప్పుడు, అది విస్తృతంగా వీక్షించబడింది. ప్రేక్షకులు మహిళా కథలను చూడాలనుకుంటున్నారని ఇది చూపిస్తుంది. ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి కానీ మా కథలపై నమ్మకం ఉన్న దర్శకులు మాకు కావాలి." అని అభిప్రాయపడ్డారు.

'ది ఐ' చిత్రానికి దర్శకత్వం వహించిన డాఫ్నే ష్మోన్ శ్రుతి హాసన్‌తో మాట్లాడుతూ, "సినిమా ప్రేక్షకులలో 51 శాతం మంది మహిళలు ఉన్నారని గుర్తించడం చాలా ముఖ్యం. మన కథలను తెరపై చూడాల్సిందే. మహిళా దర్శకులు మరియు నటీనటులు ముందంజలో ఉండటంపై దృష్టి పెట్టాలి. మేము ప్రతి సంవత్సరం సుమారు 10 మంది మహిళలను ఎంపిక చేస్తాము మరియు వారి చిత్రాలకు ఆర్థిక సహాయం చేస్తాము. మనం కళాకారులుగా స్త్రీ, పురుషులను సమానంగా చూడటం ముఖ్యం.

వండర్ వుమన్ సంఖ్యలు (బాక్సాఫీస్ కలెక్షన్) ఒక చిత్రం బాగా తీస్తే, అది స్త్రీని ప్రధాన పాత్రగా చేసి కూడా బాగా చేస్తుందని చూపిస్తుంది. ఈ సినిమాలకు మంచి మార్కెట్ కల్పించాలి" అన్నారు.

సినిమాలో హీరో కావాలనుకున్నప్పుడు నిర్మాతలు మంచి ఓపెనింగ్‌ని ఎలా చూస్తున్నారనే దాని గురించి భండార్కర్ మాట్లాడినప్పుడు, ఫ్రెంచ్ రివేరాలో ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైన చిత్రనిర్మాత సుధీర్ మిశ్రా మాట్లాడుతూ "ఇప్పుడు ఎవరూ బాక్స్ ఇవ్వడం లేదు. ఎలాగైనా ఆఫీసు ఓపెనింగ్"

"ప్రేక్షకులు మారుతున్నారు. ఎలాగూ సినిమాల ఓటీటీ విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. పరిశ్రమలో వాతావరణం వేగంగా మారుతోంది. సినిమా సెట్‌కి వెళితే 50 శాతం మంది మహిళా సిబ్బంది. మనకు ఎక్కువ మంది మహిళా చిత్రనిర్మాతలు ఉన్నారని నేను ఆశిస్తున్నాను మరియు వారు మా (పురుషుల) దృక్పథాన్ని కూడా చెబుతారని ఆశిస్తున్నాను.

"పురుషుల కంటే ఎక్కువ మంది మహిళా యువ దర్శకులు ఉన్న దేశం ఫ్రాన్స్ అని నేను అనుకుంటున్నాను . మెల్లగా విషయాలు మారుతున్నాయి, మనకు జోయా మరియు రీమా మరియు దక్షిణాదిలో చాలా మంది ఉన్నారు. మాకు ఇంకా చాలా దూరం ఉంది, కానీ మేము అభివృద్ధి చెందుతున్నాము.

వివిధ రంగాలలో మహిళా సాధికారతకు ప్రభుత్వం ఏవిధంగా సహకరిస్తోంది అనే అంశంపై గౌరవనీయులైన కేంద్ర సమాచార ఌ ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్. ఎల్. మురుగన్ మాట్లాడుతూ "మహిళలు నిజంగా మెరుస్తున్నారు మరియు సినిమాల్లో ప్రకాశిస్తూనే ఉంటారు. నేను సినిమాని ఫిమేల్ లేదా మేల్ సెంట్రిక్ సినిమాగా చూడను. మగలిర్ మట్టుమ్ (లేడీస్ ఓన్లీ) అనే తమిళ చిత్రం మహిళలను ప్రధాన పాత్రలుగా చేసి నిజంగా బాగా చేసింది. విద్యాబాలన్ బాగా చేస్తోంది. మహిళా సమస్యలపై దృష్టి సారించిన ప్యాడ్‌మ్యాన్ వంటి సినిమాలు వచ్చాయి. మహిళా సృష్టికర్తలకు అంకితం చేయబడిన షీ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అనే ఫిల్మ్ ఫెస్టివల్ ఉంది. ఐశ్వర్య సుందర్ యానిమేషన్ చిత్రాన్ని రూపొందించారు, అది జాతీయ అవార్డును గెలుచుకుంది మరియు గునీత్ ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. మన మహిళలు ఇప్పటికే సినిమాల్లో ఒక అందమైన స్థలాన్ని సృష్టించడంలో విజయం సాధించారని నేను భావిస్తున్నాను.

# తొలిసారి రూ.లక్ష కోట్ల మార్కు దాటిన రక్షణ రంగ ఉత్పత్తి విలువ

న్యూఢిల్లీ, మే20:రక్షణ మంత్రిత్వ శాఖ చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగ ఉత్పత్తి విలువ మొదటిసారిగా రూ.లక్ష కోట్లు దాటింది. ప్రస్తుతం ఆ విలువ రూ.1,06,800 కోట్లుగా ఉంది. రక్షణ రంగంలోని ప్రైవేట్ సంస్థల నుంచి కూడా సమాచారం వచ్చాక ఈ విలువ మరింత పెరుగుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తి విలువ, 2021-22 ఆర్థిక సంవత్సరంలోని రూ.95,000 కోట్లతో పోలిస్తే 12 శాతం పైగా పెరిగింది.

రక్షణ రంగంలోని సంస్థలు, సంఘాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి దేశంలో రక్షణ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా శ్రమిస్తోంది. ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలను సరఫరా గొలుసులోకి తీసుకురావడం సహా 'సులభతర వ్యాపారం' లక్ష్యాన్ని సాధించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చింది.

ఈ విధానాల కారణంగా ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలు సహా అనేక సంస్థలు రక్షణ రంగ ఉత్పత్తుల రూపకల్పన, అభివృద్ధి, తయారీ కోసం ముందుకు వస్తున్నాయి. గత 7-8 సంవత్సరాల్లో రక్షణ రంగ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అనుమతుల సంఖ్య దాదాపు 200 శాతం పెరిగింది. ఈ చర్యలు దేశంలోని రక్షణ రంగ పారిశ్రామిక ఉత్పాదక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించాయి, గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించాయి.

# స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం

## - సీపీఐ నేత రామకృష్ణ

అమరావతి మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీలో స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం మోపుతున్నారని సీపీఐ నేత రామకృష్ణ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యింది కార్పొరేట్లకు, బడా పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం చేకూర్చడానికేనా అని ప్రశ్నించారు.

అదానీకి, తమ కడప మిత్రులకు ప్రయోజనం చేకూర్చేందుకు అవసరం లేకున్నా స్మార్ట్ మీటర్లు ప్రజల నెత్తిపై రుద్దడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు. 23 నుండి 26 తేదీల్లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో స్మార్ట్ మీటర్ల అంశంపై చర్చించి, రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కలసి వచ్చే పార్టీలతో కలసి దీనిపై ఉద్యమం చేపడతామన్నారు. ముఖ్యమంత్రి ఇళ్లు కట్టుకోవడానికి ఎకరాల భూమి కావాలి కానీ.. పేదలకు మాత్రం సెంట్ భూమి ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఆర్-3 జోన్‌లో 3 సెంట్ల భూమి ఇచ్చి ఇళ్లు కట్టి ఇవ్వాలని.. అమరావతిని రాజధానిగా ప్రకటించి ఇక్కడే పేదలకు ఇళ్లు కట్టించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

# కేంద్ర భూ విజ్ఞాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ, మే20:కేంద్ర భూ విజ్ఞాన శాఖ మంత్రిగా శ్రీ కిరెన్ రిజిజు ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించారు. తనకు చాలా ముఖ్యమైన శాఖను కేటాయించినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం' లక్ష్యంలో ఈ శాఖ ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ రిజిజు మీడియాతో మాట్లాడారు. అపార ఖనిజాలతో కూడిన పాలీమెటాలిక్ నోడ్యూల్స్ అన్వేషణ కోసం సాగించే ప్రధాన మంత్రి దార్శనిక పథకమైన డీప్ ఓషన్ మిషన్‌ను అమలు చేయడం తన ప్రాధాన్యతగా చెప్పారు.

తాను ఏ విషయాన్నైనా సరళంగా, ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రయత్నిస్తానని, మంత్రిత్వ శాఖ తీసుకునే ప్రతి నిర్ణయం ప్రభావం ప్రజలపై ఉండేలా చూస్తానని అన్నారు.ఐఎండీ సహా మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులు శ్రీ రిజిజుకు అక్కడి విషయాలను క్లుప్తంగా వివరించారు. రాబోయే రోజుల్లో, మొత్తం "వాతావరణ సూచనల వ్యవస్థ"ను పునర్వ్యవస్థీకరించేందుకు కృషి చేస్తానని రిజిజు ప్రకటించారు.

తన పాఠశాల రోజుల నుంచి గూగుల్ ఎర్త్, వాతావరణం, సముద్రాలు, ప్రపంచ పటాల అధ్యయనంపై చాలా ఆసక్తిని ప్రదర్శించేవాడినని, కొత్త పాత్రలో పని చేయడాన్ని ఆనందిస్తానని మంత్రి తెలిపారు.

# ముఖ్యమంత్రి ప్రకటించిన లక్ష రూపాయల రుణం అన్నీ బీసీల కులాలకు ఇవ్వాలి

## - 16 బి.సి సంఘాల సమావేశం డిమాండ్.

హైదరాబాద్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ముఖ్యమంత్రి ప్రకటించిన ఒక లక్షా రూపాయల రుణం ప్రతి కులానికి, ప్రతి కుటుంబానికి మంజూరు చేయాలని 16 బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ రోజు బి.సి భవన్ లో జరిగిన సమావేశానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు , రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ఒక లక్ష రూపాయల రుణం నాలుగు కులాలకే కాకుండా బీసీ జాబితాలో యున్న 129 కులాలకు మంజూరు చేయాలని, అలాగే గత ఎన్నికలకు ముందు 2017లో రుణాలు ఇస్తామని 5 లక్షల 77 వేల మంది వద్ద దరఖాస్తులు తీసుకున్నారు. వీరికి వెంటనే లక్ష రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. 9 సంవత్సరాలు పాలనలో ఒక బీసీ రుణం ఎందుకు ఇవ్వలేదు. కనీసం ఇప్పుడు ఇవ్వడం హర్షించదగ్గ పరిణామమన్నారు.ఐతే జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ - పోస్టులు ఎందుకు రద్దు చేశారు. ఇప్పుడు రుణాలు ఎవరి ద్వారా ఇస్తారని ప్రశ్నించారు. అందుకే ఈడి పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. బీసీ కార్పొరేషన్లకు ఓఆ - పోస్టులు గత 9 సంవత్సరాలుగా భర్తీ చేయలేదు. వెంటనే భర్తీ చేయాలని, బిసి కమిషనర్ పోస్ట్ గత 5 సంవత్సరాలుగా భర్తీ చేయలేదు. వెంటనే భర్తీ చేయాలని,. ఓఃఅ - కార్పొరేషన్ ఓఆ పోస్టు భర్తీ చేయడం లేదు. దీన్ని కూడా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.. ఃఅ/ఓఃఅ కార్పొరేషన్లకు చైర్మన్లు ఎందుకు నియమించడం లేదు. ఇన్ని సంవత్సరాలు బీసీలను నిర్లక్ష్యం చేయడమీ కాకుండా అణిచివేతాకు గురు చేశారన్నారు.- గతంలో ఒక సంవత్సరం 10 నెలల క్రితం ముఖ్యమంత్రి బిసిలకు బి.సి బందు పథకం పెట్టి 10 లక్షలు ఇస్తానని ప్రకటించారు. దానికి అతి - గతి లేదు. "బీసీ బందు" పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశం లో రాష్ట్ర బి.సి ఐక్య వేదిక అధ్యక్షులు ఉ.అనంతయ్య, తెలంగాణా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వగిడాల సుధాకర్,రాష్ట్ర బి.సి ఫ్రంట్ చైర్మన్- గోరిగే మల్లేష్ యాదవ్, తెలంగాణా బి.సి సంఘం అధ్యక్షులు అ.రాజేందర్, రాష్ట్ర బి.సి ప్రజా సమితి అధ్యక్షులు మధుసూదన్ , రాష్ట్ర బి.సి యువజన సంక్షేమ సంఘం - అధ్యక్షులు- నీలనీ వెంకటేష్, రాష్ట్ర బి.సి విద్యార్ధి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ , రాష్ట్ర బి.సి ఉద్యోగుల సంఘం. ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఎస్సిఎస్టి బిసి మైనారిటీ ఉద్యోగుల సంఘం చేర్మెన్ ఆరేపల్లి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై ఆఫీస్ ముట్టడికి కిసాన్ కాంగ్రెస్ శ్రేణుల యత్నం:అరెస్ట్

హైదరాబాద్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నగరంలోని ఎర్రమంజిల్‌లో కిసాన్ కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై ఆఫీస్ ముట్టడికి కిసాన్ కాంగ్రెస్ శ్రేణుల యత్నించారు. తెలంగాణ లో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కిసాన్ కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేసింది. ఆందోళన కారులను పోలీసులు అడ్డుకున్నారు. వారని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా భారత్ : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




మహబూబ్‌నగర్, మే20: తొమ్మిదేళ్లుగా భారత ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రజల మెప్పు పొందిన పరిపాలన సాగుతుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహా జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాలమూరులో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్ నుండి విశాఖపట్నం వరకు ప్రత్యేక రైలును ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు నుండి వయా గద్వాల్ మీదుగా జైపూర్ వరకు మరో కొత్త రైలు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. 2014 తర్వాత భారత ప్రధాని మోదీ నాయకత్వంలో 9 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో భారత్ ప్రపంచ దేశాల్లోని అగ్రగామిగా నిలిచిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

భారత దేశంలోని ప్రతి పౌరుడిని వివిధ కుల సంఘాల నాయకులను కలిసేందుకు ఏర్పాటు చేసిన మహా జనసంపర్క యాత్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నడ్డా ఆధ్వర్యంలో మే 30వ తేదీ నుండి జూన్ 30 వరకు ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. దేశాన్ని అవినీతి, అక్రమాలు పట్టిపీడిస్తున్న వేళ మోదీ సర్కార్ దేశ ప్రజలకు ఆర్థిక సామాజిక అభివృద్ధి సంస్కరణలతో అండగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల కోసం పుట్టిన టీఆర్ఎస్ పార్టీని అర్థం లేకుండా బీఆర్ఎస్ పార్టీగా మార్చి సీఎం కేసీఆర్ నాకు జాతీయ స్థాయిలో సహకరించండి మిామి పార్టీలకు ఆర్థికంగా అండగా ఉంటా అనడం వారి అవినీతి పాలనకు పరాకాష్ట అని ఎద్దేవ చేశారు. సీఎం కేసీఆర్ ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు ఎక్కడి నుంచి సంపాదించారని సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో వాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా స్థానిక ఓటర్లు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అల్లకల్లోల పరిస్థితులు ఉన్ననాడు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి ఆర్టికల్ 370 త్రిబుల్ తలాకు జమ్మూ కాశ్మీర్ సమస్యలు పరిష్కరించిందని గుర్తు చేశారు.

రామ మందిరం నిర్మాణంలో భాగంగా అహింస మార్గంలో న్యాయస్థానం ముందు రుజువులు, సాక్షాలు ఉంచి 2024లో భవ్య రామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేసుకుంటున్నామన్నారు. దేశంలో ఎస్ఐ ఉగ్రవాద సంస్థలు అరికట్టి రూపుమాపడంతో పాటు డిజిటల్ లావాదేవీలతో అవినీతికి అవకాశం లేకుండా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే పన్నుల వాటాలో రాష్ట్రానికి 42 శాతం తిరిగి పన్నులు చెల్లించిన ఘనత కూడా భాజాపా సర్కార్ దే అన్నారు. తెలంగాణ సర్కార్ రైతుబంధు పేరుతో సంవత్సరానికి రూపాయలు పదివేలు ఇస్తా అని చెబుతున్న గొప్ప మాటలకు అంతకుమించి రైతులకు భాజపా సర్కార్ సగటున ఏడాదికి రూపాయలు 18254 ఎరువుల సబ్సిడీతో సమకూరుస్తుందన్నారు. దీనికి తోడు ప్రతి ఏటా పంటసాయం కింద రూపాయల 6000 కూడా చెల్లిస్తున్న విషయాన్ని ఆయన ప్రజలకు వివరించారు. పాలమూరు జిల్లాలో కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా ప్రజలకు సాగునీరు అందించారా అని ప్రశ్నించారు. అంతేకాక ప్రతి ఒక్క పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి గడచిన తొమ్మిదేళ్లలో ఎంతమందికి ఇచ్చారో లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు.

రూపాయలు 2000 నోటు రద్దు కాదని విడుతల వారీగా ఉపసంహరణకు సర్కార్ సిద్ధమైందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించి సెప్టెంబర్ 30 నాటికి 2000 రూపాయల నోటును బ్యాంకుల్లో చెల్లించవచ్చుని తెలిపారు. 2018 వ సంవత్సరం మే నెలలోనే ఈ నోట్లకి సంబంధించి ముద్రణ కూడా ఆపేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జాతీయ నేత జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజీ ఆచారి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి, ఇతర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత పాలన అందిస్తాం: రాహుల్ గాంధీ

బెంగళూరు మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: కర్ణాటక ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలన అందించనుందని ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలిపారు. తమ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని చెప్పారు. శ్రీ కంఠీరవ స్టేడియంలో కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులుగా 8 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ఘన విజయం సాధించిన తర్వాత ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా గెలించదంటూ వివిధ విశ్లేషణలు జరిగాయని అన్నారు. అయితే తాను చెప్పదలచుకున్నది ఒకటేనని, పేదలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతులకు బాసటగా నిలవడం వల్లే కాంగ్రెస్ గెలుపు సాకారమైందని అన్నారు."మా వెంట నిజం ఉంది, మా వెనుక పేద ప్రజలు ఉన్నారు. బీజేపీ దగ్గర డబ్బు ఉంది, పోలీసులు ఉన్నారు, ప్రతీదీ వారి దగ్గర ఉంది. కానీ కర్ణాటక ప్రజలు వారి అధికారాన్ని ఓడగొట్టారు'' అని రాహుల్ అన్నారు. విద్వేషంపై ప్రేమ గెలిచిందని అభివర్ణించారు. ప్రజలు బీజేపీ అవినీతిని సైతం తిప్పికొట్టారని అన్నారు. విద్వేషాన్ని తుడిచిపెట్టి, ప్రేమను తెస్తామని, విద్వేష మార్కెట్ లో ప్రేమ దుకాణాలు తెరుస్తామని భారత్ జోడో యాత్రలో తాము చెప్పామని అన్నారు. విద్వేషంపై ప్రేమదే గెలుపని ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు 5 ప్రధాన హామీలు ఇచ్చిందని, తాము ఎప్పుడూ తప్పుడు హామీలు ఇవ్వమని, ఏది చెప్పామో అదే చేస్తామని అన్నారు. మరో ఒకటి రెండు గంటల్లోనే క్యాబినెట్ తొలి సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలోనే ప్రజలకు ఇచ్చిన 5 హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ ప్రకటించారు.

# చదివింది కంప్యూటర్ సైన్స్ ఎమ్మెస్సీ .. చేసేది చోరీలు



వరంగల్, మే20: ఉన్నత చదువులు చదివి చెడు వ్యసనాలకు అలవాటు పడి తాళం వేసి వున్న ఇళ్లల్లో చోరీలకి పాల్పడ్డాడు ఓ యువకుడు. ఈ దొంగని సిసిఎస్ .. కేయూసి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేసారు. నిందితుడి వద్ద నుండి సుమారు 11లక్షల 50వేల రూపాయల విలువైన 192 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్ళు, ఒక సెల్ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డిసిపి మురళీధర్ వివరాలను వెల్లడిస్తూ. పోలీసులు అరెస్టు చేసిన ఎర్రబోతుల సునీల్, తండ్రి పేరు బాబు, వయస్సు 24, మహబూబాద్ జిల్లా, గంగారం మండలం, పెద్దఎల్లాపూర్ ( ప్రస్తుతం జులై వాడ, హనుమకొండలో నివాసం వుంటున్నాడు). నిందితుడు సునీల్ కాకతీయ విశ్వవిద్యాలయములో కంప్యూటర్ సైన్సు ఎమ్మెస్సీ పూర్తి చేసి ఆన్ లైన్ లో క్రికెట్ తో పాటు ఇతర క్రీడలపై బెట్టింగ్ కి పాల్పడుతూ.. చెడుదు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. దీనితో పెద్ద మొత్తం డబ్బులు పోగొట్టుకోవడంతో తిరిగి డబ్బును సులభంగా డబ్బును సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం నిందితుడు మరో నిందితుడితో కల్సి చోరీలు చేసేందుకు సిద్ధమయ్యాడని తెలిపారు. నిందితుడిని సకాలంలో పట్టుకోని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన డిసిపి మురళీధర్, క్రైమ్ ఏసిపి డేవిడ్ రాజు, సిసిఎస్, కెయూసి ఇన్స్పెక్టర్లు రమేష్ కుమార్, దయాకర్, ఎస్.ఐ రాజేందర్, విజయ్ కుమార్, ఏఏఓ నల్మాన్పషా, హెడాకానిస్టేబుల్ జంపయ్య, కానిస్టేబుళ్ళు వంశీ, చంద్రశేకర్, సదానందం, ఎన్.శ్రీకాంత్, వినోద్, నరసింహులు, నజీరుద్దీన్, ఐటీకోర్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# టీటీడీ ఆలయ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గంగుల



కరీంనగర్, మే20:కరీంనగర్‌లో నిర్మిస్తున్న టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణం తొలి కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. నిర్మాణంలో భాగంగా సోమవారం తిరుమల ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితుల చేతుల మీదుగా మూలవిరాట్టు ఉండే ప్రాంతంలో భూకర్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, టీటీడీ జేఏవో వీరబ్రహ్మయ్య, సంబంధిత అధికారులు శనివారం ఏర్పాట్లను పరిశీలించారు.

మంత్రి మాట్లాడుతూ కరీంనగర్‌లోని పద్మ నగర్‌లో 10 ఎకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు రూ. 20 కోట్లతో ఆలయాన్ని నిర్మిస్తుందన్నారు. రాష్ట్రానికి ఒక ఆలయాన్ని మాత్రమే టీటీడీ సాధారణంగా నిర్మిస్తుందని, రాజధాని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఇప్పటికే టీటీడీ ఆలయాన్ని నిర్మించిందని గుర్తు చేశారు. కరీంనగర్‌లో శ్రీవారి ఆలయం కావాలని తాను, మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, తెలంగాణ టీటీడీ అడ్వయిజరీ బోర్డ్ చైర్మన్ భాస్కర్ రావ్ కోరిక మేరకు సీఎం కేసీఆర్ టీటీడీకి లేఖ రాశారని వివరించారు.

లేఖకు స్పందించిన టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతులిస్తూ స్థలం కేటాయించాలని కోరిందని తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు కరీంనగర్‌లో 10 ఎకరాలను ప్రభుత్వం ఆలయానికి స్థలం కేటాయించిందని వెల్లడించారు. శ్రీవారి ఆలయానికి 30 నుంచి 40 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనాలున్నాయని, ఇందులో టీటీడీ రూ. 20 కోట్లు ఇస్తుందన్నారు. మిగతా నిధులను భక్తుల సహకారంతో సమకూరుస్తామన్నారు.

ఈనెల 31న భూమిపూజ ప్రారంభించుకుని ఏడాదిన్నరలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. వైఖానస ఆగమ శాస్త్రప్రకారం కరీంనగర్‌లో టీటీడీ ఆలయాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. 31న ఉదయం 7.20 గంటలకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తదితరుల సమక్షంలో భూమిపూజ, సాయంత్రం శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తామన్నారు, ఈవేడుకలకు ప్రత్యేకంగా మూడు గజరాజులు తరలివస్తున్నాయని వెల్లడించారు.

# నాడు ప్రధాని..నేడుఆర్బీఐ.. పెద్ద నోట్ల రద్దు అంశం మళ్లీ చర్చ

## -2000 నోటును తెచ్చినప్పుడు ఏమి చెప్పారు? ఇప్పుడు రద్దుకు కారణం ఏమి చెబుతారు?

న్యూఢిల్లీ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్); పెద్ద నోట్ల రద్దు అంశం మళ్లీ చర్చకు వచ్చింది. రూ.2000 నోట్లను మార్కెట్‌లో నుంచి ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ శుక్రవారంనాడు బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయడంతో మళ్లీ డీమోనిటైజేషన్ అంశం తెరమీదకు వచ్చింది. మార్కెట్ల నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ చెప్పిన రూ. 2,000 నోట్లను స్వయంగా ఆర్బీయేనే 2016లో పెద్ద నోట్ల రద్దు నిర్ణయం అనంతరం మార్కెట్లోకి తీసుకువచ్చింది. కాకపోతే అప్పటికీ, ఇప్పటికీ ఉన్న ఏకైక తేడా ఏమిటంటే... రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తున్నట్టు 2016 నవంబర్ 8వ తేదీ రాత్రి 8 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా దేశప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సంచలన ప్రకటన చేశారు. ఈసారి అందుకు భిన్నంగా ఆర్బీఐ రూ. 2,000 నోట్లకు చెక్ పెడుతూ ప్రకటన చేసింది. ఇంతకంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కొద్ది కాలం క్రితమే రూ. 2,000 నోట్లు జనవరి 1 నుంచి రద్దవుతున్నాయని, ఆ స్థానే రూ. 1,000 నోట్లు మళ్లీ తెస్తున్నారని సోషల్ మీడియా కోడై కూసింది. వెంటనే రంగంలోకి దిగిన ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)... అబ్బే అలాంటిదేమీ లేదంటూ వివరణ ఇచ్చింది. నకిలీ వార్తలు నమ్మొద్దని, వాటిని సృష్టించవద్దని, షేర్ చేయవద్దని కోరింది. కాస్త అటూ, ఇటూగా ఇప్పుడు రూ. 2,000 నోట్లను ఉపసంహరించుకుంటూ ఆర్బీఐ ప్రకటన చేయనే చేసింది. దీంతో విపక్షాలు విమర్శలు గుప్పించింది. మొదటిసారి పెద్ద నోట్లు రద్దు చేసి, రూ. 2000 నోటును తెచ్చినప్పుడు ఏమి చెప్పారు? ఇప్పుడు రద్దుకు కారణం ఏమి చెబుతారు? అని ప్రశ్నించింది. సోషల్ మీడియా అయితే ఓ అడుగు ముందుకు వేసి ప్రతి ఎన్నికలకు ముందు పెద్ద నోట్లు రద్దు చేసేందుకు ఒక జాతీయ విధానం తెస్తే బాగుంటుందంటూ పోస్టింగ్‌లు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఏడేళ్ల క్రితం అంటే.. 2016లో ఏం జరిగిందో ఓసారి చూద్దాం.

### 2016లో ఏమి జరిగింది?

2016 నవంబర్ 8వ తేదీ రాత్రి సరిగ్గా 8 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టీవీ స్క్రీన్‌పై కనిపించారు. రూ. 500, రూ. 1,000 నోట్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు ప్రకటించారు. దేశంలో నల్లధనాన్ని, అవినీతి సొమ్ముకు చెక్ పెట్టేందుకు, ఉగ్రవాదుల ఆర్థిక మూలాలను సమూలంగా దెబ్బతీసేందుకు పెద్ద నోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నామని వివరణ ఇచ్చారు. కేంద్రం నిర్ణయంతో అవినీతిపరులు, అక్రమార్కుల మాట ఎలా ఉన్నా...సామాన్య ప్రజానీకం బెంబేలెత్తిపోయింది. ఎందుకంటే...అప్పుడు అందరి దగ్గరా చలామణిలో ఎక్కువగా ఉన్న నోట్లు రూ. 500, రూ. 1000 నోట్లు కావడమే. కేంద్రం తీసుకున్న అనూహ్య నిర్ణయంతో హాహాకారాలు మొదలయ్యాయి. రద్దయిన నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు కల్పించిన కొద్ది పాటి వ్యవధిని ఉపయోగించుకునేందుకు జనం బ్యాంకులకు పోటెత్తారు. బ్యాంకుల్లో విత్‌డ్రా చేసుకునే సొమ్ముకూ ఆంక్షలు పెట్టడంతో సాధారణ జనం లిక్విడ్ క్యాష్ లేక అల్లాడిపోయారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుని మరింత నష్టపోయారు. దేశ జీడీపీకి కీలకంగా భావించే రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, హెల్త్ కేర్, టూరిజం, హాస్పిటాలిటీ, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఏవియేషన్, ఆటోమొబైల్...ఇలా అనేక రంగాలు కుదేలయ్యాయి. ఆర్థిక వ్యవస్థకు రూ. 5 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందంటూ అంచనాలు వేశారు. మీడియా సంస్థల సమాచారం ప్రకారం బ్యాంకుల వద్ద అహోరాత్రులు పడిగాపుల పడి, క్యూలల్లోనే కుప్పకూలిన వారితో సహా దేశంలో 108 మంది వరకూ మరణించారు. 1.4 లక్షల పరిశ్రమలు మూతపడి, 62 లక్షల మంది ఉద్యోగులు, కార్మికులు రోడ్డున పడ్డారని అప్పట్లో ఓ అంచనా.

### ఆర్బీఐ లెక్కలు ఏం తేల్చిందంటే..?

ఉగ్రవాదుల ఆర్థిక మూలాలు దెబ్బతీయడం, చలామణిలోకి రాకుండా నల్లధనంగా ఉండిపోయిన సొమ్మును వాడకంలోకి తీసుకురావడం పెద్దనోట్ల రద్దు నిర్ణయానికి కారణంగా ఆర్బీఐ చెబుతూ వచ్చింది. ఆసక్తికంగా నోట్ల రద్దు తర్వాత దాదాపు 99 శాతం కరెన్సీ తిరిగి బ్యాంకులకు చేరినట్టు ఆ తర్వాత ఆర్బీయేనే స్వయంగా ప్రకటించింది. దీంతో పెద్ద నోట్ల రద్దు లక్ష్యం నీరుగారిపోయిందనేది విమర్శకుల వాదన. ఉగ్రవాదం వెన్ను విరగడం అటు ఉంచి, కొత్త మార్గాలను వెతుక్కుందనే వాదన కూడా ఉంది.

### సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

పెద్ద నోట్లు రద్దు చేస్తూ కేంద్రం 2016 నవంబర్ 8న జారీ చేసిన నిర్ణయం చెల్లుబాటును సవాలు చేస్తూ లెక్కలు మించిన కేసులు నమోదయ్యాయి. దాదాపు 56 పిటిషన్లను ఒకచోట చేర్చి సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం 2023 జనవరి 2న సంచలన తీర్పు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. జస్టిస్ ఎస్ఏ నజీర్ సారథ్యంలోని ఐదుగురు జడ్జీల ధర్మాసనంలో నలుగురు పెద్ద నోట్ల రద్దును సమర్థించగా, జస్టిస్ నాగరత్న మాత్రం తప్పుపట్టారు. ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26(2) ప్రకారం పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని అడ్డుకోలేమని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. పెద్ద నోట్ల రద్దు వెనుక ఉన్న లక్ష్యాలను గుర్తించామని, వాటిని చేరుకోవడంతో మాత్రం తేడాలు ఉన్నాయని తెలిపింది. వాటి ఆధారంగా పెద్ద నోట్ల రద్దు తప్పని చెప్పలేమని వివరించింది. జస్టిస్ నాగరత్న మాత్రం కేంద్రం నిర్ణయాన్ని తప్పుపట్టారు. చట్టం ప్రకారం ఆర్బీఐ ఈ ప్రకటన చేయాలని, కానీ కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆమె అన్నారు. రహస్యంగా చేసిన ఈ చట్టం ఒక అర్డినెన్స్ వంటిదని తప్పుపట్టారు. అయితే ఇప్పుడు దీనిపై ఎలాంటి స్టే ఇవ్వలేమని, ఇప్పటికే నోట్ల రద్దు కూడా జరిగిపోయినందున పిటిషనర్లకు ఎలాంటి ఉపశమనం ఇవ్వలేమన్నారు. కాగా, ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకుందని, ఈ నిర్ణయం లోపభూయిష్టంగా లేదని జస్టిస్ గవాయ్ చెప్పారు. సుప్రీం తీర్పు కేంద్రానికి ఊరట కలిగించగా, సామాన్యులను మాత్రం నాటి 'పీడకల' వెండాడుతూనే ఉందని, గాయాలు మానలేదనే అభిప్రాయలు నేటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉన్నాయి.

# జైపూర్ ప్రభుత్వ కార్యాలయంలో రూ.2.31కోట్ల నగదు, కిలో బంగారం లభ్యం

జైపూర్ మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయం బేస్‌మెంట్‌లో రూ. 2 కోట్లకు పైగా క్లెయిమ్ చేయని నగదు, కిలో బంగారం లభ్యం అయిన ఘటన సంచలనం రేపింది.

యోజన భవన్‌లోని ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యాలయం బేస్ మెంట్ నుంచి జైపూర్ పోలీసులు రూ. 2.31 కోట్ల నగదు, ఒక కిలో బంగారు కడ్డీని గుర్తించారు. దీనికి సంబంధించి కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు .అదనపు డైరెక్టర్ మహేష్ గుప్తా అందించిన సమాచారం ఆధారంగా జైపూర్ నగర పోలీసులు నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఉషా శర్మ, డీజీపీ, జైపూర్ పోలీస్ కమిషనర్ ఆనంద్ శ్రీవాస్తవను కలిసి అర్ధరాత్రి ఐటి డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ తమ బేస్‌మెంట్‌లో నగదు, బంగారు కడ్డీని కనుగొన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తాము 102 సీఆర్‌పీసీ కింద కేసు నమోదు చేశామని జైపూర్ పోలీస్ కమిషనర్ ఆనంద్ కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. ''సీసీటీవీ ఫుటేజీని శోధిస్తున్నాం.

దీనిపై సీఎం అశోక్ గెహ్లాట్‌కు కూడా సమాచారం అందించాం"అని ఆనంద్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

అమరావతి మే 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్వర్వులను జారీ చేశారు. ఆయుష్ కమిషర్‌గా ఎస్‌బీఆర్ కుమార్‌ను, ఢిల్లీ ఏపీ భవన్ అడిషనల్ రెసిడెంట్ కమిషనర్‌గా హిమాన్షు కౌశిక్‌ను , గ్రామాల సర్వే, మ్యాపింగ్ కార్యక్రమం స్పెషల్ కమిషనర్‌గా ఏ సిరిని నియమించారు.

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా జి క్రిస్టి కిషోర్ కుమార్‌ను నియమించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా భరత్ తేజ, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా వి ఆంజనేయులును బదిలీ చేస్తూ సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# 24 గంటలలోగా ధాన్యం ట్రక్ షీట్ అందజేయాలి

మెదక్, మే20: (నేటినిజం ప్రతినిధి ):హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని ధాన్యం వచ్చిన 24 గంటలలోగా దించుకొని ట్రక్ షీట్ అందజేయాలని అదనపు కలెక్టర్ రమేష్ రైస్ మిల్లర్లకు సూచించారు. శనివారం మనోహరాబాద్ మండలం దండుపల్లిలో, తూప్రాన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, తూప్రాన్ లోని నవ దుర్గ రైస్ మిల్, సాయినాథ్ రైస్ మిల్, వీరభద్ర రైస్ మిల్, మాసాయిపేట లోని వెంకట సాయి రైస్ మిల్, నార్సింగి మండలంలోని శ్రీ తిరుమల రైస్ మిల్, న్యూ తిరుమల రైస్ మిల్, భాగ్య లక్ష్మి రైస్ మిల్, హనుమాన్ రైస్ మిల్, సప్తగిరి రైస్ మిల్లులను జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాలవర్షాలతో ధాన్యం సేకరణలో కాస్త ఇబ్బందులు ఎదురైనా ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేశామని అన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి ట్యాగింగ్ చేసిన మిల్లులకు తరలించవలసినదిగా కేంద్రం నిర్వాహకుల ను ఆదేశించామన్నారు. రైస్ మిల్లర్లు హమాలీలలను ఎక్కువగా పెట్టుకొని లారీలు వచ్చిన 24 గంటలలోగా ధాన్యం దించుకోవాలని, ఎట్టిపరిస్థితులలో మిల్లుల వద్ద లారీలు వేచి ఉండరాదని స్పష్టం చేశారు. అకాల వర్షాలవల్ల ధాన్యం కాస్త చెడిపోయిన, తాళ్లు ఉన్నా రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వం ఆదేశాల మేరకు ధాన్యాల్లో ఎటువంటి కోత విధించరాదని మిల్లర్లకు స్పష్టం చేశారు. భారత ఆహార సంస్థకు పెండింగ్ ఉన్న సి.ఎం. ఆర్. రైస్ ను ఈ నెలాఖరు వరకు అందించుటకు గడువు ఉన్నందున, లక్ష్యం మేరకు రోజు 3 ఏ.సి.కే. ల చొప్పున ధాన్యాన్ని సనత్ నగర్ లోని ఎఫ్.సి.ఐ. కి తరలించవలసినదిగా మిల్లర్లకు సూచించారు. ఈ సందర్భంగా గన్ని సంచులపై స్టెన్సిల్స్ వేస్తున్న (ముద్ర) పనులను పరిశీలిస్తూ జాగ్రత్త అన్ని అక్షరాలూ పడేలా వేయాలన్నారు. ధాన్యం భద్రపర్చుటకు స్థలాభావం కొరత లేదని అందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి రోజు ధాన్యం సేకరణ ప్రక్రియపై మానిటరింగ్ చేస్తున్నామని, గోనె సంచులు, లారీల సమస్యలు ఉత్పన్నం కాకుండా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో లేదా వే బ్రిడ్జ్ కాంటా లలో తూకంలో ఎటువంటి తేడాలు గమనించిన కంట్రోల్ రూమ్ 08452-223360, 9880591 5768 నెంబర్లకు ఫిర్యాదు చేసిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 407 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 25,319 మంది రైతుల నుండి 218 కోట్ల 16 లక్షల విలువ గల 1,05,901 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 9,976 మంది రైతుల ఖాతాలో 77 కోట్ల 21 లక్షలు వేశామని, టాబ్ ఎంట్రీ కూడా వేగవంతంగా జరుగుతున్నదని త్వరలో మిగతా రైతులకు ధాన్యం కొనుగోలు డబ్బులు వేస్తామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు బిక్షపతి, జ్ఞానజ్యోతి, మాలతి, సత్యనారాయణ , కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు

మెదక్, మే20: (నేటినిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసే సమయంలో చెత్త, పొల్లు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మెదక్ జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి అన్నారు. ఈ మేరకు శనివారం మెదక్ మండల పరిధిలోని మాచవరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎంత కొనుగోలు జరిగింది . ప్రస్తుతం ఇంకా ఎంత రెడీగా ఉంది .

ఇంకా ఎంత కొనుగోలు చేయడానికి అవకాశం ఉంది అనే వివరాలతో పాటు గోనెసంచులు, హమాలీలు తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు.

ఈ విషయంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు వస్తే తమకు తెలియజేయాల్సిందిగా జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి రైతులకు సూచించారు. ధాన్యం త్వరగా రైస్?మిల్లులకు చేరేలా అవసమైన ఏర్పాట్లు చేశామని... రైతులు ధాన్యంలో చెత్త, పొల్లు లేకుండా తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, మాచవరం సెంటర్ ఇంఛార్జి నరేష్., రైతులు తదితరులు ఉన్నారు.

# 2వ విడత గొర్రెల పంపిణీ, నగదు బదిలీ కొరకు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.

## -గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.

మహబూబాబాద్, మే20:(నేటినిజం ప్రతినిధి): మే 22 సోమవారం రెండో విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి నగదు బదిలీకై నిర్వహించే కలెక్టరేట్ ధర్నాలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం మొదటి విడత పూర్తయి మూడు సంవత్సరాలు దాటుతున్న రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తానని ఉప ఎన్నికలు వచ్చినచోట మాత్రమే పంపిణీ ప్రారంభించి గొల్ల కురుమల ఓట్లు దండుకున్నారు

తప్ప రెండో విడత నేటికీ పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను మోసం చేయడం సరికాదని అన్నారు. మొదటి విడత పంపిణీలో ఎన్నో అవకతవకలు జరిగాయని.. మళ్లీ రెండో విడతలో కూడా ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలంటే లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని అన్నారు. గొల్ల కురుమలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే గొర్రెల పంపిణీ ప్రవేశపెట్టి ఉంటే లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలోకి నగదు బదిలీ చేయాలని అన్నారు.

కానీ మళ్లీ రెండో విడత గొర్రెల పంపిణీ పేరుతో ఆంధ్రకు పంపించి గొల్ల కురుమలను మరోసారి మోసం చేయాలని అనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. గొల్ల కురుమల అందరూ జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, మే20:రాజ్యాంగ రూపకర్తగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, సంఘ సంస్కర్తగా అన్ని రంగాల్లో సేవ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం కేశవ పురం లో అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు.

అంబేద్కర్ దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక ఉద్యమాలు నిర్మించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు. దళితులకు రిజర్వేషన్లు కల్పించింది అంబేద్కరేనని అన్నారు. స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ పాలన సాగుతుందని అన్నారు. వారి స్ఫూర్తిని పొందడం కోసమే 125 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని నిర్మించుకున్నామని, కొత్తగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని వివరించారు. దళితులకు నిజమైన ఆత్మ బంధువు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. దళితుల్లో ఆర్థిక సాధికారత లక్ష్యంగా దళిత బంధు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలకు 1.70 లక్షల కోట్లు కేటాయింపునకు సీఎం సిద్ధంగా ఉన్నారని ,ఈ పథకం పర్యవేక్షణకు సీఎం కార్యాలయంలో ఒక ప్రత్యేక కార్యదర్శిని నియమించి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచడానికి ప్రత్యేక కృషి

-మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి): స్వచ్ఛ



సర్వేక్షన్-23లో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రతి వార్డ్ లో ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయగా, స్థానిక 27వ వార్డు భగవంత రావు నగర్ లో ఏర్పాటుచేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్ ను మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి శనివారంసందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూభగవంతరావునగర్ లో శ్రీ వేద గాయత్రి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆవు పేడ, సుగంధ ద్రవ్య వనమూలికలతో సహజ సిద్ధంగా తయారు చేయబడిన ధూప్ స్టిక్స్, దంత మంజన్, ధూప్ కప్స్, వంటివి తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణ ను కాపాడుతున్నారని , సహజ సిద్ధంగా తయారుచేయబడిన వస్తువుల వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. ప్రజలు కూడా సహజ సిద్ధంగా తయారు చేయబడిన వస్తువులనే వాడాలన్నారు. దీనిపైఎమ్మెల్యే రమేష్ బాబు దృష్టికి తీసుకవెళ్లి గాయత్రి ట్రస్ట్ కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వార్డు ప్రజలు తమ ఇంట్లో గల పాత బట్టలను, కార్డ్ బోర్డులు, పాత పుస్తకాలు, పాత షూస్, పాత ప్లాస్టిక్ వస్తువులు ఉన్నచో మున్సిపల్ వార్డు ఆర్పికి ఇవ్వాలని సూచించారు. సేకరించిన వాటిని అన్ని పేద ప్రజలకు అవసరం ఉన్నవారికి ఉచితంగా డొనేట్ చేయడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సిఎల్ఎంఆర్పిలు, ఆర్పీలు,తదితరులు పాల్గొన్నారు.

# వేసవి బుటిషన్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి- జడ్పీటీసీ నాగం కుమార్



రాజన్న సిరిసిల్ల, మే20:(నేటనిజం ప్రతినిధి): వేసవి బ్యూటిషన్ శిక్షణ తరగతులను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి నాగం కుమార్ అన్నారు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్, బ్యూటిషన్ శిక్షణ కార్యక్రమాన్ని జడ్పీటీసీ నాగం కుమార్ శనివారంప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందించేందుకుగ్రామాల వారీగా శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. 45 రోజుల పాటు కుట్టుమిషన్ శిక్షణను అందిస్తుందన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందిస్తారని తెలిపారు. ఆసక్తి గల బాలికలు ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, స్థానిక ఎంపిటిసి పులి రేణుక, బ్యూటిషన్ టీచర్ అపర్ణ. అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజుల,సంధ్య, విజయలక్ష్మి అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో మెరుగైన కంటి శస్త్ర చికిత్సలు

-సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రావు

రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి):



వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లుమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రావు తెలిపారు.

ఈ సందర్భంగా శనివారం ఒకే రోజు తొమ్మిది కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రావు మాట్లాడుతూ కంటిలో మోతిబిందు పొరతో బాధపడుతూ చూపు మందగించిన వారికిఏరియా ఆసుపత్రిలో అవసరమైన వైద్య చికిత్సలు చేసి వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు.

ఇందులో భాగంగా సుద్దాల గ్రామానికి చెందిన దేవ మల్లయ్య, చంద్రవ్వ, దేవయ్య, తిప్పాపూర్ కు చెందిన నాగమ్మ, వీర్నపల్లి గ్రామానికి చెందిన శాంత, బద్దిపల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ, కొనరావుపేట గ్రామానికి ఏం లక్ష్మి, చీర్లవంచ గ్రామానికి చెందిన లక్ష్మి, మానాల గ్రామానికి నరసవ్వ, కంటిలో శుక్లాం తొలగించి లెన్స్ ను అమర్చి శస్త్ర చికిత్సలు చేసినట్లు పేర్కొన్నారు.

కంటి ఆపరేషన్ లు ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో ఇప్పటివరకు 106 మందికి కంటి పొరతో బాధపడుతున్న, చూపు మందగించిన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి కంటి చూపును మెరుగు చేయడం జరిగిందని, వైద్య సేవలను ప్రజలు సద్విని చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కంటి వైద్య చికిత్స నిపుణులు రత్నమాల, కంటి వైద్య సహాయకులు నర్సింగం, రాజేందర్, ఓటీ సిబ్బంది, ఆరోగ్య మిత్ర సమత ఉన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ప్రెస్ క్లబ్ టి. యూ.డబ్ల్యూ.జే(హెచ్-143) నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహ్మద్ రఫీక్ ను శనివారం వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లికి చెందిన పలువురు నాయకులు, యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రఫీక్ నిరంతరం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ, భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు మున్నా, గౌడ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తిరుపతి, శ్రీను, లక్ష్మణ్, పర్శరాములు, రాజు, ఎల్ఐసి దేవరాజ్, నాగరాజు, రమేష్ ముస్లిం సోదరులు జాఫర్, ముజాఫర్, మున్నా, షాదుల్లా, నజీర్, సుకుర్, అజార్, జావిద్, సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల పోషణ, సంరక్షణ బాధ్యతులు చూసుకోని పిల్లలపై ఫిర్యాదు చేయాలి

మెదక్, మే20: (నేటినిజం ప్రతినిధి ):వయోవృద్ధుల పోషణ, సంరక్షణ బాధ్యతులు చూసుకోని పిల్లలపై ఫిర్యాదు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.

శనివారం తన ఛాంబర్ లో వయోవృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్ ను జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ తో కలిసి లాంఛనంగా ప్రారంభిస్తూ, ఇందుకు సంబందించిన కరపత్రాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను కొందరు పిల్లలు నిర్లక్ష్యం చేస్తూ వృద్ధ్యాప్యంలో పోషణ చూడడం లేదని అన్నారు. వారికి సామాజిక భద్రత, ఆరోగ్య పరిరక్షణకై ప్రభుత్వం 2007 లో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని తెచ్చిందని అన్నారు.

ఈ చట్టం పట్ల మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న వయోవృద్ధులకు సైతం అవగాహన కలిగించాలని, వారు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లల నిరాదరణకు గురైన వృద్ధులు సీనియర్ సిటిజన్ మైంటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టం వెబ్ పోర్టల్ tsseniorcitizens.cgg.gov.in లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఇందులో నమోదైన ఫిర్యాదులు ఈ మోడలింగ్ సిస్టమ్ ద్వారా సత్వర న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్ కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఫిర్యాదుల నమోదులో ఇబ్బందులుంటే 14567 హెల్ప్ లైన్ ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతమైన విధులు నిర్వహించగలం-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి): ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతమైన విధులు నిర్వహించగలమనిజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం శనివారం రోజున ఉదయం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించి, యోగా నిపుణులచే పోలీస్ సిబ్బందికి యోగాలో శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఅధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని అన్నారు. సిబ్బంది యొక్క, కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక,వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా



విస్తరిస్తున్నాయని, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేదని, కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని అన్నారు. ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని, నిత్యజీవితంలో యోగ ఒక అలవాటుగా మార్చుకో వాలని జిల్లా అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ లు కుమారస్వామి, రజినీకాంత్, యాద గిరి, సిఐలు అనిల్ కుమార్,ఎస్ఐలు ఆర్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుడికి మాజీ జడ్పీటీసీ ట్రై స్కూటీ అందజేత

రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన దళిత నిరుపేద వికలాంగ యువకుడు శ్రావణ్ కుమార్ కు మాజీ జడ్పిటీసీ కుమార్ శనివారం ట్రై స్కూటీ అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుడుట్రై స్కూటీ కావాలని మామిడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బడుగు లక్ష్మణ్, పండుగ స్వామిను అభ్యర్థించాడు. ఈ విషయాన్ని కోనరావుపేట మండలానికి చెందిన మాజీ జెడ్పిటీసీ శ్రీ కుమార్ దృష్టికి తీసుకుపోగా, స్పందించిశనివారం ఆ యువకునికి ట్రై



స్కూటీని అందించి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద వికలాంగ యువకులు ఎవరికైనా ఇలాంటి ట్రై స్కూటీలు కానీ, పై చదువులు చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు బాగోలేని వారు తమను సంప్రదిస్తే, తమ మిత్రబృందం ద్వారా చేయూత అందిస్తామని పేర్కొన్నారు.

అడగగానే ట్రై స్కూటీని బాధితునికి అందించి గొప్ప మనసును చాటుకున్నందుకు మాజీ జడ్పిటీసీ కుమార్ కు, వారి మిత్రబృందాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం, యేస తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరజం, మల్లారం ఎంపీటీసీ తిరుపతి, బొడ్డు రాములు, గ్రామస్తులు, మహిళలు ఉన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు



కరీంనగర్, మే20:(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ మైనారిటీ పాఠశాలలో పదవ తరగతిలో మొదటి,రెండవ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలు దారుల్ అన్సా ర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలలో అయితేనే మెరిట్ వస్తుంది అని నమ్మే తల్లిదండ్రులు ఇది గమనించాలని కష్టపడితే ఎక్కడైనా ప్రతిభ కనబర్చవచ్చు అని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఇరవై మూడు పాఠశాలల మొదటి రెండవ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నరేందర్ రెడ్డి స్వయంగా ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున మొదటి ప్రోత్సాహ బహుమతి వెయ్యి రూపాయలు, రెండవ ప్రోత్సాహ బహుమతి అయిదు వందలు మొత్తం నలభై ఆరు మందికి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం హఫీజ్ సయ్యద్ రిజ్వాన్ మరియు సొసైటీ సభ్యులు,ఎండి తాజ్,నీహాల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో గ్రీవ్స్ కేర్ కొత్త అవుట్‌లెట్ ప్రారంభం



హైదరాబాద్, మే20:గ్రీవ్స్ కేర్, సర్వీస్ అండ్ స్పేర్స్ ఆర్మ్ ఆఫ్ గ్రీవ్స్ రిటైల్ డిస్ట్రిబ్యూషన్ వర్టికల్ వర్టికల్‌ను హైదరాబాద్‌లోని ఖతేధన్‌లో కొత్త అవుట్‌లెట్ ప్రారంభించింది. ఈ విస్తరణ అధిక-నాణ్యత, కస్టమర్-కేంద్రీకృత సేవలను తీసుకురావడం ప్రాంతంలో విశ్వసనీయమైన వాహన నిర్వహణ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గ్రేవ్స్ దృష్టికి అనుగుణంగా పూర్తి స్థాయి, హోలిస్టిక్ రిటైల్ మౌలిక సదుపాయాలను, పర్యావరణం, పర్యావరణం, పర్యావరణం, 23 పర్యావరణ పరిష్కారాల కోసం అసమానమైన ప్రాప్యతతో విస్తరించడానికి ఈ టి సర్వీస్ మరియు సరసమైన వెహికల్ ఫైనాన్స్.ప్రారంభించినది డా. ఐ శ్రీనివాసన్, హెడ్, గ్రీవ్స్ కేర్, అవుట్‌లెట్ మల్టీ-బ్రాండ్ స్పేర్స్‌ల యొక్క విభిన్న శ్రేణిని అందిస్తుంది చిన్న కంపెనీల కోసం ప్రత్యేక సాంకేతిక మద్దతును అందిస్తుంది. దాని వినియోగదారులకు అనేక కొత్త సేవలను అందించడం ద్వారా గ్రీవ్స్ కేర్ యొక్క విలువ ప్రతిపాదనను పెంపొందించడమే దీని ఉద్దేశం, ఇది పాత వోల్డర్‌ను మార్చే ఇన్‌వాల్వ్‌లు రీట్రోఫిటింగ్‌తో మొదలగునవి అని సంస్థ నిర్వాయకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయండి: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్




రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వివిధ పత్రికల్లో, ఛానెళ్ళల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ 3వ విడత అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని వేములవాడ ప్రెస్ క్లబ్(టి.యూ. డబ్ల్యూ.జే(హెచ్-143) అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి మామిండ్ల దశరథంకు వినతిపత్రం సమర్పించారు. మొదటి, రెండవ విడతల్లో జారీ చేసిన అక్రిడేషన్ కార్డుల గడవు వచ్చే ఏడాదితో ముగియనుందని, ఈ క్రమంలో 3వ విడత జారీ ప్రక్రియలో జాప్యం జరగడం వల్ల అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉండే అవకాశం ఉందని, కావున అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాశం భాస్కర్ రెడ్డి, సయ్యద్ అలీ,దూస రాజేందర్,మారుపాక శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్తున్నారా దొంగలతో తస్మాత్ జాగ్రత్త! సీఐ వెంకటేష్..

-కరపత్రాన్ని ఆవిష్కరించి, పలు సూచనలు చేసిన సిఐ వెంకటేష్!



రాజన్న సిరిసిల్ల, మే20:(నేటినిజం ప్రతినిధి): వేసవి సెలవుల్లో ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నావారు జాగ్రత్తగా ఉండాలన్నారు వేములవాడ టౌన్ సిఐ వెంకటేష్. జిల్లా ఎస్పీ ఆదేశాలతో శనివారం కరపత్రాన్ని పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రజలు వేసవి సెలవుల దృష్ట్యా ఊరికి వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును బ్యాంకు లాకర్ లో భద్రపర్చుకోవాలన్నారు.

ఊరికి వెళ్లేవారు బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు సీసీ కెమెరాను అమర్చుకొని నేరాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామాలకు వెళ్లేవారు పోలీసు వారిని సంప్రదిస్తే విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను నిఘా పర్యవేక్షణలో ఉంచుతామన్నారు. ఈ కరపత్రాలను పట్టణంతో పాటు, అర్బన్ మండలంలోని గ్రామాలలోనీ గ్రామపంచాయతీలకు అతికిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకట్రాజం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.